ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, బీబీనగర్, హైదరాబాద్
ALL INDIA INSTITUTE OF MEDICAL SCIENCES, BIBINAGAR, HYDERABAD
*"An INI under the aegis of Ministry of Health & Family Welfare, Govt. of India"*
హైదరాబాద్ మెట్రోపాలిటన్ రీజియన్ (HMR), తెలంగాణ - 508126, భారతదేశం
Hyderabad Metropolitan Region (HMR), Telangana-508126, India

File No/ ఫైలు సంఖ్య: AIIMS/BBN/Admin/2024/3106 Date/ తేదీ: 23rd February, 2024

## పబ్లిక్ నోటీస్ /**Public Notice:** సాధారణ ప్రజలకు మరియు ఎయిమ్స్ బీబీనగర్ శ్రేయోభిలాషులకు

**Sub/ విషయం:** ఎయిమ్స్ బీబీనగర్ పేరును ఉపయోగించి కొందరు వ్యక్తులు చేస్తున్న అవినీతి చర్యలకు సంబంధించి:

**Ref/ సూచన:**

1. Public Notice dated 15-09-2021: ఫేక్ వెబ్‌సైట్ పట్ల జాగ్రత్త వహించండి

   Link: http://tinyurl.com/4n5whxh6

2. Public Notice dated 22-11-2021: దళారి వ్యాపారం మరియు ఉద్యోగాల పేరుతో మోసాల పట్ల జాగ్రత్త వహించండి

   Link: http://tinyurl.com/4n5whxh6

3. Public Notice dated 1-12-2021: నకిలీ నోటిఫికేషన్‌లు మరియు మొబైల్ లావాదేవీలకు సంబంధించి

   Link: http://tinyurl.com/bdf377k5

4. Public Notice dated 07-02-2022: ఎయిమ్స్ బీబీనగర్ లోగో దుర్వినియోగం మరియు నకిలీ ప్లేస్‌మెంట్ మరియు రిక్రూట్ మెంట్ ఆఫర్‌లతో సాధారణ ప్రజలను మోసం చేస్తున్నారు:

   Link: http://tinyurl.com/2b4vpyhc

5. Public Notice dated 02-05-2023: డైరెక్టర్ మరియు ఇతరుల నకిలీ ఇమెయిల్ ID ఉపయోగించి ఎయిమ్స్ బీబీనగర్ పేరుతో మోసపూరిత కార్యకలాపాలు సాగిస్తున్నారు

   Link: http://tinyurl.com/5e3bvzf3

పైన పేర్కొన్న పబ్లిక్ నోటీసులో ఉదహరించిన మోసపూరిత కార్యకలాపాల కోసం ఇన్‌స్టిట్యూట్ మరియు ఇన్‌స్టిట్యూట్ యొక్క అధికారుల పేరు దుర్వినియోగానికి సంబంధించి గతంలో అనేక సందర్భాల్లో ఎయిమ్స్ బీబీనగర్ పబ్లిక్ నోటీసులు జారీ చెయ్యడం జరిగింది. ఎయిమ్స్ బీబీనగర్ లో అపాయింట్‌మెంట్ ఇస్తామని వాగ్దానం చేస్తూ కొంతమంది అక్రమార్కులు స్థానిక ప్రజానీకం మరియు ఉద్యోగ ఆశావహుల నుండి డబ్బు సేకరిస్తున్నట్లుగా ఇన్స్టిట్యూట్ దృష్టికి వచ్చింది. ఇది తీవ్ర ఆందోళన కలిగించే విషయం మరియు ఎయిమ్స్ బీబీనగర్ దీనిని తీవ్రంగా పరిగణిస్తుంది.

పైన పేర్కొన్న వాటికి సంబంధించి, ఎయిమ్స్ బీబీనగర్‌లో అన్ని నియామకాలు అనగా రెగ్యులర్ మరియు కాంట్రాక్టు పద్ధతి నియామకాలు పారదర్శకంగా కేవలం మెరిట్ ఆధారంగా మాత్రమే జరుగుతాయని మరియు ఏదైనా ఏజెన్సీ లేదా వ్యక్తుల ద్వారా నియామకాలు జరగవని దయచేసి గమనించవలసిందిగా కోరుతున్నాము. ఎయిమ్స్ బీబీనగర్ రెగ్యులర్ లేదా కాంట్రాక్టు ఏ విధమైన నియామకాల కోసం ఏ ఏజెన్సీకి లేదా వ్యక్తికి బాధ్యత అప్పగించలేదు. ఎయిమ్స్ బీబీనగర్‌లోని అన్ని రెగ్యులర్, డిప్యుటేషన్ మరియు కన్సల్టెన్సీ/కాంట్రాక్ట్ ఖాళీల గురించి ఎంప్లాయిమెంట్ న్యూస్ మరియు రోజువారీ వార్తాపత్రికలు మొదలైనవాటిలో ప్రచురితం చేయబడతాయి. అలాగే ఇన్‌స్టిట్యూట్ వెబ్‌సైట్ (https://aiimsbibinagar.edu.in/) లో అప్‌లోడ్ చేయబడతాయి . కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ద్వారా సంస్థ లోని కొన్ని ఉన్నత స్థానాల కోసం దరఖాస్తులు కూడా **PMSSY** వెబ్‌సైట్ (https://pmssy.mohfw.gov.in) లో ప్రచురించబడతాయి. నోటిఫికేషన్‌లో పేర్కొన్న నిబంధనలు మరియు షరతుల ఆధారంగా అన్ని రెగ్యులర్, డిప్యుటేషన్ మరియు కన్సల్టెన్సీ/కాంట్రాక్ట్ స్థానాలు భర్తీ చేయబడతాయి. పైన పేర్కొన్నవి కాకుండా, ఏజెన్సీని లేదా వ్యక్తులను విశ్వసించవద్దని మేము సాధారణ ప్రజలకు మరియు ఆశావహులకు విజ్ఞప్తి చేస్తున్నాము.

మరియు, ప్రభుత్వ ఇ-మార్కెట్‌ప్లేస్ (GeM)/సెంట్రల్ పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్ (CPPP) లో ఆన్‌లైన్‌లో బిడ్డింగ్/టెండరింగ్ ద్వారా మ్యాన్ పవర్ లేదా సర్వీస్ కాంట్రాక్ట్ పొందిన మ్యాన్‌పవర్ ఏజెన్సీల ద్వారా అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన ఉద్యోగాల నియామకం జరుగుతుందని కూడా తెలియజేస్తున్నాము. అవుట్‌సోర్సింగ్ కాంట్రాక్టర్/మ్యాన్‌పవర్ ఏజెన్సీల నియామకాలు GeM/CPPP ద్వారా జరుగుతాయి. ఎయిమ్స్ బీబీనగర్‌కు ఔట్‌సోర్సింగ్ మ్యాన్‌పవర్ నియమించడంలో ప్రత్యక్ష పాత్ర లేదు, ఉద్యోగానికి అవసరమైన, నైపుణ్యాలు మరియు అర్హతల కోసం ఏజెన్సీ (యజమాని) అందించిన దరఖాస్తులను పరిశీలించడము మాత్రమే జరుగును.

ఎలాంటి అవినీతి అయినా దేశాభివృద్ధికి విఘాతం. బాధ్యతాయుతమైన పౌరులుగా ఈ చర్యల పట్ల అప్రమత్తంగా ఉండి, మన సమాజాన్ని, దేశాన్ని అవినీతి రహితంగా మార్చాల్సిన బాధ్యత మనపై ఉంది. ఎయిమ్స్ బీబీనగర్ ఇన్స్టిట్యూట్ లేదా సంస్థ అధికారుల పేరును దుర్వినియోగం చేయడం ద్వారా తప్పుదారి పట్టించే వ్యక్తుల గురించి తీవ్రంగా పరిగణించడం జరుగుతుంది. ఇన్‌స్టిట్యూట్ పేరును దుర్వినియోగం చేసి, ప్రజలకు, సమాజానికి మరియు దేశానికి సేవ చేయడంలో ముందంజలో నిలుస్తున్న ఎయిమ్స్ బీబీనగర్ జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థను అప్రతిష్టపాలు చేయడం ద్వారా అటువంటి క్రిమినల్ నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది..

ఇలాంటి మోసాలు, అక్రమార్కుల ఉచ్చులో చిక్కుకోకుండా అప్రమత్తంగా ఉండాలని స్థానిక ప్రజలకు, ఉద్యోగ అభ్యర్థులకు, శ్రేయోభిలాషులందరికీ మనస్ఫూర్తిగా విజ్ఞప్తి చేస్తున్నాము. అటువంటి మోసాలను నిర్మూలించడానికి ఇన్‌స్టిట్యూట్ అధికారులకు సహకరించాలని మరియు మద్దతు ఇవ్వాలని ఇన్‌స్టిట్యూట్‌లోని ఉద్యోగులు, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది మరియు సాధారణ ప్రజానీకానికి కూడా మేము విజ్ఞప్తి చేస్తున్నాము.

మరియు, మేము అందరికి కూడా విజ్ఞప్తి చేయునది ఏమనగా, పైన పేర్కొన్నటువంటి సంఘటనలు ఏమైనా గమనించిన వెంటనే క్రింద పేర్కొన్న ఎయిమ్స్ బీబీనగర్ అధికారులకు మరియు స్థానిక SHO, బీబీనగర్ పోలీస్ స్టేషన్ దృష్టికి ఆధారాలతో సహా తెలియచేయగలరు. అటువంటి మోసగాళ్లపై కఠినమైన చర్యల కోసం సహకరించగలరు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచేందుకు అన్ని చర్యలు తీసుకుంటాం.

1. Deputy Director (Admin), AIIMS BIbinagar/ డిప్యూటీ డైరెక్టర్ (అడ్మినిస్ట్రేషన్), ఎయిమ్స్ బీబీనగర్
   Email/ ఇమెయిల్: dda@aiimsbibinagar.edu.in
   Phone/ ఫోన్: 08685-279353
2. Station House Officer, Bibinagar Police Station/ స్టేషన్ హౌస్ ఆఫీసర్, బీబీనగర్ పోలీస్ స్టేషన్
   Email/ ఇమెయిల్: sho-bbnr-rck@tspolice.gov.in

డాక్టర్ బిపిన్ పి. వర్గీస్ /Dr. Bipin P. Varghese

డిప్యూటీ డైరెక్టర్ (అడ్మినిస్ట్రేషన్)/Deputy Director (Admin)

ఎయిమ్స్ బీబీనగర్/AIIMS Bibinagar

**STANDARD CIRCULATION/ స్టాండర్డ్ సర్క్యులేషన్**

Copy To/ ప్రతి:

1. Executive Director, AIIMS Bibinagar
2. District Collector, Yadadri Bhuvanagiri
3. SHO, Bibinagar Police Station (With a request to take strict action on reporting of cases)